# దేవుడూ - జిందాబాద్




యర్రంశెట్టి — సాయి

15—12—82

**పరీక్ష** ప్రారంభమయి పావుగంట అయ్యింటుంది.

మొదటి బెంచీలోనే కూర్చున్న కుర్రాడు బనీనులోనుంచి ఒక పుస్తకం బయటకు తీసి శుభ్రంగా అందులో చూచి ఆన్సర్లు రాయసాగాడు.

ఇలాంటి సంఘటనలు నాకు కొత్తేమీ కాదు. నాకే కాదు. హైద్రాబాద్‌లో వాచర్లుగా చేసే వాళ్ళందరికీ కూడ చాలా మామూలు విషయా లివి. అంచేత మన కెందుకు లెమ్మని నేను ఇంకో వైపు చూడసాగాను. ఎవరో అయిదారుగురు తప్ప మిగతా వాళ్ళందరూ ఎవరి యధాశక్తి వాళ్ళు కాగితాలు, పుస్తకాలు, ఏదో ఒకటి చూచి కాపీ కొడుతున్నారు.

వాళ్ళల్లో ఒక మంచి గుణం కూడా ఉంది.

అదేమిటంటే —మనం కాపీలు కొట్టనిస్తే ఇంకే విధమయిన పేచీలు పెట్టుకోరు. పైపెచ్చు మనల్ని ఎంతో గౌరవభావంతో చూస్తారు.

కొన్నిచోట్ల — వాచర్లే కాపీలు అందించాలట. పుస్తకాల్లో ఏ ప్రశ్నకు సమాధానం ఎక్కడుందో చూపించాలట! అప్పుడు గాని వాళ్ళకి గౌరవ మర్యాదలు ఉండవట! అలాగాకుండా ఆ వాచర్ కాపీలు అందించనని గానీ, పుస్తకాల్లో సమాధానాలు వెలికి పెట్టనని గానీ పొగరుమోతుగా వ్యవహరిస్తే పరీక్ష ఆఖరి రోజున ఆ పొగరు మోతు వాచర్ ఇంటికెళ్ళడట—హాస్పిటల్ కెళ్తాడట. మరి అలాంటి ఎగ్జామినేషన్ సెంటర్స్‌తో పోలుస్తే హైద్రాబాద్ ఎంతో నయంకదా! ఇక్కడి స్టూడెంట్స్ ఎవ్వరూ—ఇంత వరకూ—నన్ను కాపీ అందించమని గాని, గైడ్స్‌లో ఎక్కడ సమాధానాలు ఉన్నది వెదికి పెట్టమని గాని అడుగలేదు. అందుకే మన రాజధాని విద్యార్థులంటే నా కెంతో ప్రేమ. ఒక అరగంట గడిచింది.

మొదటి బెంచీలోని కుర్రాడు లేచి నిలబడ్డాడు.

"సార్" అంటూ పిలిచాడు నన్ను.

నేను అతనివేపు చూచాను.

"జరా ఈ క్వొశ్చన్‌కి ఆన్సర్ ఎక్కడుందో చెప్పండి, సార్!" నాకు నవ్వొచ్చింది.

నేనూ అలా గైడ్‌లు, టెక్స్ట్‌ల కాపీలు కొట్టి పాసయి లెక్చరర్ అయిన వాడినే! మరి నాకెలా తెలుస్తుంది— ఎక్కడే ఆన్సరుంటుందో, ఏది ఏ ప్రశ్నకు ఆన్సరో!

"నవ్వుతారేం, సార్? జరా హెల్ప్ చేయండి!"

"నాకూ తెలీదు" అన్నాను. నిజం ఒప్పేసుకుంటూ.

"ప్లీజ్ సార్" బతిమాలా డతను.

"నాకు తెలీదని చెప్పటం లేదూ?'

వాడి కళ్ళలో కోపం కనిపించింది.

"ఇదిగో, సార్! ఈ నకరాలు నా దగ్గర కాదు. మంచిగా ఆన్సర్ చూపుతారా, లేదా?"

నేను అదిరిపడ్డాను.

తెలీదంటే, ఇదేమిటి ఇలామాట్లాడ తాడు? పోనీ తెలిసీ చెప్పటం లేదంటే అప్పుడు అలా మాట్లాడినా కొంత అర్థం ఉంటుంది.

"ఏం బెదిరిస్తున్నావా?" నేనూ కోపంగా అడిగాను.

"బెదిరించడ మేమిటి? మీరు ఈ టెక్స్ట్‌లో ఆన్స రెక్కడున్నయ్యో చెప్పకపోతే ఇంటికి పోరు మళ్ళా!"

నాకు తిక్కరేగింది.

"సరే ఎవరు ఇంటి కెళ్ళరో చూద్దాం ఇవాళ" అంటూ అతని దగ్గర కెళ్ళి అతని చేతిలోని పుస్తకం లాక్కుని టేబుల్ కిందకు విసిరేశాను.

అతను ఆశ్చర్యపోయాడు.

ఒక వాచర్ ఇంత ధైర్యం చేస్తాడని వూహించనే లేదు.

"సరే చూస్కుంటా!" అన్నాడు కసిగా.

నేను మాట్లాడలేదు. సాయంత్రం ఎలాగూ వాడు కాలేజీ బయట నామీద దండెత్తుతాడని తెలుసు. ఇలాంటి గొడవ లేమయినా జరుగుతాయేమో అనే ఉద్దేశ్యంతోనే నేనూ, మరో నలుగురు వాచర్లూ కలిసి ఇద్దరు గూండాలను కిరాయికి మాట్లాడి ఉంచాము. వాళ్ళు కాలేజీ బయటే కూర్చుని ఉంటారు. మామీద కెవరయినా వస్తే వాళ్ళు కల్పించుకుంటారన్న మాట. ఇంక నాకేం భయం! ఎగ్జామినేషన్ అయిపోయింది.

నేనూ, మరో వాచరూ కలిసి బయటి కొచ్చేసరికి నేను ఎదురు చూసినట్లే ఆ కుర్రాడు నామీదకు దూకుడుగా వచ్చి నా చొక్కా పట్టుకున్నాడు.

"ఏరా—ఎగ్జామినేషన్ హాల్లో పెద్ద నఖరాల్ చేస్తావ్? ఇప్పుడు చెయ్ చూద్దాం" అంటూ కొట్టబోయే టంతలో మా గూండా లిద్దరూ వచ్చి అతని రెండు చేతులూ పట్టుకుని వెనక్కు లాగారు.

అతను ఆశ్చర్యపోయాడు.

వెనక్కు తిరిగి చూసేసరికి, ఆ ఇద్దరు గూండాలతోపాటు మరో పాతికమంది గుంపుగా నిలబడి కని పించారు.

మరుక్షణం వాడిని గొడ్డుని కొట్టి నట్లు కొట్టి పక్కకు విసిరి పడేశారు వాళ్ళు. అతనితోపాటు దవుర్జన్యం చేయబోయిన మరో ఇద్దరు స్నేహి తులు పరుగెత్తుకుంటూ పారిపోయారు.

చివరకు నాకే జాలివేసి వెళ్ళి అతనిని లేపి రిక్షాలో కూర్చుండబెట్టి పంపించాను.

ఇది జరిగిన చాలా రోజుల తర్వాత నేను ఒకరోజు మార్కెట్ కెళ్తూంటే అతను మార్కెట్లో ఎదురయ్యాడు.

నాక్కొంచెం భయం వేసింది, లోడ్డు మీద మళ్ళీ యుద్ధానికి దిగుతాడేమో నని! కానీ అంతలోనే ధైర్యం!

ఒకవేళ ఇవాళ వాడు గొడవ చేసినా, రేపు మళ్ళీ వాడిసంగతి మా వాళ్ళు చూసుకోగలరు. మరో యాభయ్ ఖర్చు! అంతే!

అతను స్కూటర్ కెదురుగ్గా నిలబడి ఆపమన్నట్లు చేయి చూపిం చాడు.

స్కూటర్ ఆపి పక్కకు తీసి స్టాండ్ వేశాను.

"ఏమిటి?" అనడిగాను చొక్కా జేబులో నుంచి పెన్నూ, చేతి వాచీ తీసి పాంట్ జేబులో పెట్టుకుంటూ.

'చాయ్ తాగుదాం రండి, సార్!" అన్నా డతను చిరునవ్వుతో.

మాట్లాడకుండా ఆలోచిస్తూ అతనితోపాటు హోటల్లోకి నడిచాను.

ఇద్దరం ఒక టేబుల్ ముందు కూర్చున్నాం.

"అయామ్ రియల్లీ సారీ, సార్! ఆరోజు చాలా అసహ్యంగా ప్రవ ర్తించాను" అన్నాడు నెమ్మదిగా.

"అదంతా ఇప్పుడెందుకులే!" అన్నాన్నేను.

"ఏమో, సార్! మీతో ఎప్పటికయినా సారీ చెప్పాలనుకున్నాను. ఆ చాన్సు ఇవాళ దొరికింది."

"నే నదంతా ఎప్పుడో మర్చి పోయానులే" అన్నాను తేలికగా. నా కతనిమీద సదభిప్రాయం కలుగసాగింది.

"నిజం చెప్పాలంటే మా ఫామిలీ ఆర్థిక పరిస్థితి బాగుండక అట్లా ప్రవర్తించానండీ! ఇంట్లో గడువని పరిస్థితి! నేను కనీసం ఇంటర్ అయినా పాసయితే గాని ఏదోక ఉద్యోగం దొరకదు. కానీ ఏనాడయినా చదువుతేనేగా— అసలు కొశ్చన్ పేప రయినా అర్థం కావడానికి. అందుకే మీ హెల్ప్ అడిగాను. మీరూ కాదనే సరికి పరీక్ష తప్పుతానేమో అన్న భయంతో బెదిరించి చూచాను. మీరు తగ్గ శాస్తి చేశారు."

నాకు చాలా జాలివేసిం దతని మీద.

తప్పు అతనిది కాదు. విద్యాల యాల్లో ఇలాంటి వాతావరణం సృష్టిం చిన ప్రభుత్వానిది.

"పరీక్ష పోయిందా?" అడిగాను.

"పోయింది, సార్! అసలు రాయక పోతే ఏమవుతుంది, సార్, మరి!"

"మళ్ళీ పరీక్ష కెళ్ళటం లేదా?"

"చెప్పానుగదా, సార్! మా పరిస్థితి బాగుండలేదు. అందుకని ఏదొక ఉద్యోగం దొరుకుతుందేమోనని తిరుగు తున్నాను."

"ఎక్కడా దొరకలేదా?"

"లేదు, సార్!"

"నీ పేరేమిటి?"

"శ్రీశైలం, సార్!"

నేను ఒక్క క్షణం ఆలోచించాను.

"నాకు తెలిసిన ఫాక్టరీ ఒకటుంది. అందులో ఏమయినా ఖాళీలున్నాయేమో అడిగి చూస్తాను" అన్నాను.

అతని కళ్ళల్లో ఆశ మెరిసింది.

"ఏ పనయినా చేస్తాను, సార్! కొంచెం హెల్ప్ చేయండి."

"సరే. రేపు పొద్దున్నే మా ఇంటికి రా! అక్కడికెళ్ళి కనుక్కుందాం!"

"మీ ఇల్లెక్కడ, సార్?"

అడ్రస్ చెప్పాను. అతనిని వారించి, టీకి నేనే బిల్ ఇచ్చాను.

మర్నాడు ఉదయం ఏడుగంటలి కల్లా ఇంటికొచ్చేశా డతను. ఇద్దరం నా స్కూటర్‌మీద మా ఫ్రెండ్ పనిచేస్తున్న కంపెనీకి చేరుకున్నాం! కాజువల్ లేబర్‌గా కావాలంటే ఎపా యింట్ చేసుకుంటా నన్నాడు వాడు. శ్రీశైలం ఒప్పుకున్నాడు.


మరో రెండు నెలల తర్వాత మళ్ళీ నా దగ్గర కొచ్చాడు.

"జీతం ఏమాత్రం చాలటం లేదు సార్! అందుకని ఆ కంపెనీలో పని మానేసి వేరే కంపెనీలో చేరాను. వాళ్ళు నూటఏభై ఇస్తున్నారు" అన్నాడు.


నూట ఏభై ఒక్కడికే చాలదు. నలుగురికి ఎలా సరిపోతుంది—అదే అన్నాను.

"ఆదే అర్థంకావటం లేదు, సార్! ఒక పూట తింటున్నాం! కనీసం రెండు పూటల తిండి ఉంటే చాలు, సార్"

బినాకా టూత్‌బ్రష్.
దీని భద్రమైన
'గుండ్రటి కొసలు' ఇగుళ్ళను
ఏమాత్రం గాయపరచవు.




బినాకా టూత్ బ్రష్‌ల సముదాయంలో—
కుటుంబంలో ప్రతి ఒక్కరికీ
కావలసినదొకటి వుంది.




బినాకా
భారతదేశంలో అత్యధికంగా
అమ్ముడయ్యే టూత్‌బ్రష్.

ULKA-BT-1 80 TEL

అన్నాడు.

నేను చేయగలిగిందేముందీ?

ఇంకెక్కడయినా ఎవర్నయినా అడిగి చూస్తానని చెప్పి పంపించేశాను. అనుకోకుండా మా స్నేహితుడు స్నేహితుడికి ఒక కంపెనీ ఉందనీ, అందులో అయితే రోజుకి పది రూపాయలు ఇస్తారనీ తెలిసింది. శ్రీశైలాన్ని ఆ కంపెనీలో చేర్పించాను.

కొద్ది రోజులు బాగానే పనిచేశాడతను.

"మూడొందలు ఏ మూలకీ చాలటం లేదు, సార్!" అన్నాడు ఒక రోజు నా దగ్గర కొచ్చి మళ్ళీ.

పనిషి రూపురేఖలు మారాయ్. అది వరకటికంటె కొంచెం మంచి బట్టలు తొడుక్కున్నాడు.

"పోనీ ఇంకేదయినా మంచి ఉద్యోగం దొరుకుతుందేమో చూడు" అని చెప్పాను.

"మీరే చూడాలి. సార్! నా కెవరున్నారని!" దిగులుగా అన్నాడు.

"సరే చూస్తాను" అన్నాను.

"అదివరకు మూట ఎసబైతే ఒక పూట సరిపోయేది. సార్! ఇప్పుడు మూడు వందలొచ్చినా పరిస్థితి అలాగే ఉంది."

ధరల ప్రభావంవల్ల అందరి పరిస్థితి అలాగే ఉందని నాకూ తెలుసు. కానీ అంతకంటె పెద్ద ఉద్యోగం ఇప్పించగల స్తోమత నాకూ లేదు.

కొద్ది నెలల తర్వాత మళ్ళీ కనిపించాడు శ్రీశైలం.

ఇప్పుడు మరో కంపెనీలో పని చేస్తున్నాడట. అక్కడ మరో యాభై రూపాయలు ఎక్కువ జీతమట.

ఆ తరువాత నాకు హైద్రాబాద్ నుంచి ట్రాన్స్ఫర్ అయింది. నిజామాబాద్ కాలేజీ కెళ్ళిపోయాను. సుమారు ఏడెనిమిదేళ్ళ తరువాత ఏదో పనిమీద హైద్రాబాద్ వెళ్ళేసరికి ఒక రోడ్డు మీద శ్రీశైలం కనిపించాడు. కొద్ది క్షణాల వరకూ నే నతనిని గుర్తుపట్ట లేకపోయాను.

"నేనే, సార్, శ్రీశైలాన్ని! గుర్తుపట్టలేదా?" నవ్వుతూ అడిగాడతను.

"ఎలా గుర్తుపడతాను ఇంత లావయిపోతే?" అన్నాను ఆశ్చర్యంగా.

"పదండి, సార్, చాయ్ తాగుదాం" అన్నాడు.

అతనితోపాటు మరో ఇద్దరు కూడా ఉన్నారు.

అందరం ఇరానీ హోటల్లో కూర్చుని టీ తాగసాగాము.

అతని చేతికి బంగారు ఉంగరాలూ, మెడలో బంగారు గొలుసు, ఒక మోటర్ సైకిల్, ఖరీదయిన బట్టలూ. ఇవన్నీ కూడా కొత్తగా వచ్చిన మార్పులే!

"ఇప్పుడెక్కడ పని చేస్తున్నావ్?" అడిగా నతనిని.

"పనా? పనెప్పుడో మానేశాను, సార్!" నవ్వుతూ అన్నా డతను.

"మరి..."

"ఇప్పుడేమీ లేదు, సార్! మా ఏరియాలో పండగల ఉత్సవాల కమిటీకి నేను సెక్రటరీని. సార్!"

"అంటే?"

"అంటే ఏముంది, సార్! ఏ పండగొచ్చినా మా ఏరియాలో ఆ ఉత్సవాలు మేమే చేస్తాం, సార్!"

"అది సరే. మరి మీ ఇల్లు ఎట్లా గడుస్తోంది?"

"చెప్తానిగదా, సార్! ఉత్సవాలకు మరి చందాలు వసూలు చేస్తాంగదా! ఆ పైసలే అన్నిటికీ సరిపోతయ్. నాకే కాదు. మా కమిటీ మెంబర్లు పద్నాలుగు మంది ఉన్నాం! ఒక్కొక్కరికీ నెలకు వెయ్యి రూపాయలు కనీసం దొరుకుతాయ్, సార్! నేను సెక్రటరీని కాబట్టి నాకు రెండువేలు నెలకు వస్తయ్, సార్!"

"పండగ ఎప్పుడో ఒకసారి వస్తుంది కదా! మరి అంతవరకూ ఎలా?"

"మన పండగలు సంగతి తెలీదా, సార్! నెలకొకటి వస్తుంది. ఒక నెల రాకపోయినా ఆ నెలలో ఏదో గుడి కట్టిస్తున్నామనో, మరేదో చేస్తున్నామనో వసూలు చేస్తాం, సార్! ఏదో ఆ పండగల దయవల్లే ఇట్లా అందరం మంచిగా బతుకుతున్నాం, సార్!"

"కానీ ఇలా ఎంతకాలం ఇస్తారు చందాలు? జనం ఇవ్వము పొమ్మంటే!"

"వాళ్ళు ఇవ్వం పొమ్మనే అంటారు, సార్! అంటే మనం ఊరుకోముగదా, సార్!

ఆ ఇంటోళ్ళు బయటికొచ్చినప్పుడు కమీజు పట్టుకుంటాం! అసలు చాలా మందికి మా గురించి మంచిగ తెలుసు, సార్!అందుకే కిరికిరిలేకుండాఇచ్చేస్తారు."

"దేవుడి పేరు మీద అలా వసూలు చేసి తినడం, దౌర్జన్యం చేయడం తప్పు కదూ?" ఊరుకోలేక అడిగాను.

"దేవుడి పేరు చెప్పకపోతే పైసలెవరిస్తారండీ మాకు? మాకోసం అని చెప్తే ఒక్కళ్ళయినా ఇస్తారా?"

"దీని బదులు కష్టం చేసుకుని బతకొచ్చు కదా?"


## నవంబరు 1 నుండి క్లాసులు ప్రారంభమగును

## 1983 ఫిబ్రవరి 26, 27 తేదీలలో

**6వ తరగతి పరీక్షలు జరుగును**

## సైనిక స్కూలు

**కోరుకొండ (ఏ. పి.)**

★ బాలుర వయస్సు 1983 జూలై 1వ తేదీ నాటికి 10—12 సంవత్సరముల మధ్య నుండవలెను. డిఫెన్సులోని, ఎక్సుసర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలులో సమానముగా ప్రారంభించి, చక్కటి హాస్టల్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నిక గన్న దక్షిణ భారతదేశము నందలి ప్రప్రథమ సంస్థ.

**స్థాపితము : 1962** **ఫోన్ : 22084**

## శ్రీ విద్యా విహార్



(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానందనగర్, రింగ్‌రోడ్,

*గుంటూరు-522 006.*

బ్రాంచి :- దాసరివారి వీధి,

(కనకదుర్గా టాకీసు ఎదురు వీధి)

*విజయవాడ-2.*

ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలకు సైనిక స్కూలులో చదువు పందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు గలవు.**

**P. E. T.** లు, హాస్టలు వార్డెనులు కావలెను.

"కష్టం చేసినప్పుడు ఎంత సంపాదించేవాడినో మీకు తెలీదా, సార్? ఇప్పుడు చూడండి! ఇంత కష్టం కూడా లేకుండా మంచిగా తాగడానికీ, తినడానికీ, కావలసిన బట్టలు కట్టడానికి—కరువనేది లేకుండా గడిచిపోతూంది. అయినా ప్రజా సేవ పేరులో మన నాయకులు లక్షలు లక్షలు తింటుండగా లేనిది మేము వేలు తింటే తప్పేమిటంటి?"

నేనేమీ మాట్లాడలేక పోయాను. అందరం టీ తాగి బయటికొచ్చాం.

"సాయంత్రం మీరు డిన్నర్‌కి రావాలి, సార్!" అన్నాడు శ్రీశైలం.

"నేనా?"

"అవున్సార్! మీకు మంచి డిన్నర్ ఇవ్వాలని కోరికగా ఉంది. ఫారిన్ బాటిల్ ఏర్పాటు చేస్తాను. రిట్జ్ హోటల్లో డిన్నర్."

అదిరిపోయాను.

"అంత ఖరీదయినా హోటలా?"

"ఫర్లేదు, సార్! దేవుడి దయవల్ల ప్రస్తుతం డబ్బుకేమీ కొదవ లేదు. మొన్న శ్రీరామనవమికి నా కొక్కడికే వేలు మిగిలాయ్."

నమ్మబుద్ధి కావటం లేదు.

"ఇప్పుడు రానులే. ఈసారి హైదరాబాద్ వచ్చినప్పుడు వస్తాను."

"తప్పక రావాల, సార్! ఇదిగో. ఇప్పుడు నేను ఈ అడ్రస్‌గల ఇంట్లో ఉంటున్నాను. మీరు వచ్చినప్పుడు నాకు ఫోన్ చేయండి." జేబులో నుంచి విజిటింగ్ కార్డ్ తీసి ఇచ్చాడు.

"సరే" అన్నాను. అతను, మరో ఇద్దరూ కలసి మోటర్‌సైకిల్ మీద వెళ్ళిపోయారు.

ఆ సాయంత్రం నేను ఆటోలో బస్ డిపోవెళ్తూంటే దోవలో ఇంచుమించుగా రోడ్డుకో దేవుడి ఉత్సవం—రోడ్డు కడ్డంగా కట్టిన స్టేజి—దాని చుట్టూ కొన్ని వేల రంగుల దీపాలు—స్టేజి మీద దేవుడి కెదురుగ్గా బూతు రికార్డు డాన్సులూ—కనిపించాయ్. కొన్ని స్టేజిల మీద ఆయా ఉత్సవాల నేర్పాటు చేసిన కమిటీ వారిని అభినందిస్తూ ఉపన్యాసం ఇస్తూన్న మినిష్టర్లున్నారు.

బస్ డిపోలో దిగి నడుస్తుంటే ఎదురుగ్గా ఇద్దరు స్త్రీలు వచ్చారు. వారి చేతిలో వో చిన్న పళ్ళెం—పళ్ళెంలో వెంకటేశ్వర స్వామి పటం—రెండు అగరొత్తులూ ఉన్నాయ్.

"దేవుడికి దానం చెయ్యండి, బాబూ" అంది ఒకామె.

దేవుడి పేరు చెప్తేగాని నేను దానం చేసే స్థితిలో లేనని వాళ్ళు తెలుసుకున్నందుకు నాకు ఆశ్చర్యం కలిగింది.

జేబులో నుంచి పావలా తీసి పళ్ళెంలా వేశాను. వాళ్ళు మరో భక్తుడిని వెతుక్కుంటూ వెళ్ళారు.

నాలుగడుగులు వేసేసరికి ఈసారి చిన్న పిల్ల—మహా అయితే ఆరేళ్ళుంటాయేమో. చిన్న దేవుడి పటం మెడకు తగిలించుకుని వచ్చింది.

అడుక్కుండానే పది పైసలిచ్చాను. ఆఖరికి పాపం—వీళ్ళు కూడా—అడుక్కోడానికి కూడా దేవుడు కావాల్సిందేనా?

బస్ ఎక్కబోతుంటే కాషాయ వస్త్రధారి చేయి జాపాడు. కాషాయ రంగులోనే దేవుడున్నాడు కాబట్టి అక్కడా దానం చేయక తప్పలేదు.

ఆ పక్కనే ఉన్న తిరుపతి బస్ దగ్గర గొడవవుతుంది.

"ఇది ఎమ్మెల్యేగారి సీటయ్యా! మినిస్టరు పదవి దొరికిందని ఆయన తిరుపతి దేవుడి దగ్గరకెళ్తూంటే—సీట్లోంచి లేవనంటావేమిటి?'

నేను వెళ్ళి నిజామాబాద్ బస్‌లో కూర్చున్నాను.

దేవుడు నిజంగా చాలా గొప్పవాడు. దేవుడి మీద ఆధారపడ్డవా రెంతమంది?

దేవుడి పేరుమీద తాగుతూ, తింటూ జీవితం వెళ్ళబోస్తూన్న గూండాలు! ఆ పేరు మీద అడుక్కుంటున్నవారు—ఆ డ్రస్‌వల్ల పబ్బం గడుపుకుంటున్న సన్యాసులూ—చేసిన పాపాలన్నిటినీ ఎప్పటికప్పుడు తిరుపతి వెళ్ళి కడిగేసుకుంటున్నామని నమ్మే రాజకీయ నాయకులూ— 'దేవుడూ జిందాబాద్' అనుకున్నాను నాలో నేను.

అప్పుడే డ్రైవరు సీట్లో కూర్చుని స్టీరింగ్‌కి ఎదురుగ్గా ఉన్న వో దేవుడి పటానికి అగరొత్తులు వెలిగించి దణ్ణం పెట్టుకుంటున్నాడు. అప్రయత్నంగా నేనూ దణ్ణం పెట్టుకున్నాను. ★


## నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి!



చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి! హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్న దగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:— ప్రతి ఆదివారం **"భీమవరం"** షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6—30 గం. వరకు.

ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో **"రాజమండ్రి"** హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

**డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద విశారద,**

**సెక్సు అండ్ స్కిన్ స్పెషలిస్ట్,**

**పార్కు రోడ్, గుడివాడ-521 301.**

ఫోన్సు నెం. 522 అండ్ 540.



## ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగు పుస్తకం మీకు చాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్ద ఎలా లైసెన్సు తీసుకోవాలి, వివిధ జాతుల వివాహ విడాకుల నిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తి హక్కులు ఎవరితోనైనా ప్రమాదం రాబోతుంటే, పోలీసు రక్షణకు ఎవరికెలా వ్రాయాలి, ప్రభుత్వ ఉచిత ఇండ్ల స్థలాలు పొందటానికి ఎవరికెలా ధరఖాస్తు వ్రాసి పంపుకోవాలి, నోట్లు దస్తావేజులు, ఒప్పందాల పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి. వాటి వివిధ నమూనాలు, అనేక చట్టాల వివరాలు, ఇలాంటివెన్నో మీకుపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. ౩౦౦ పేజీల పుస్తకం. ధర రూ॥ 12. పోష్టు ఖర్చు లదనం. దేశసేవ ప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావునగరు టౌనుకు సమీపాన, హైదరాబాదు-890 కు ఉత్తరం వ్రాసి మీ ఉపయోగానికో పుస్తకం వి.పి. పోష్టు ద్వారా వీలయినంత త్వరగా పొందండి